నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఐజీ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ఏర్పాట్లను బుధవారం మల్టీ జోన్- II ఐజీ సత్యనారాయణ పర్యవేక్షించారు. బుధవారం బూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాకు విచేయుచున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక, , వీఐపీ ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. సభ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు పరిశీలించారు. వివిపీల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, నిషేధిత ప్రాంతాలను గుర్తించి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం కోసం ప్రత్యేక ట్రాఫిక్ మార్గదర్శకాలు రూపొందించమని సూచించారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా వివిధ శాఖల సమన్వయంతో విధులు నిర్వహించాలని, అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. ప్రత్యేక భద్రతా బృందాలు , డ్యూటీ చార్టులను స్పష్టంగా కేటాయించాలని పేర్కొన్నారు. హఠాత్పరిస్థితులలో స్పందన కోసం స్పెషల్ టీంలను నియమించాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్, ఫైర్ సర్వీసులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం, భద్రత మా ప్రధాన కర్తవ్యం, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డీ. జానకి , వెంకటేశ్వర్లు, బోత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్1న ..

తెలంగాణ సాహితి దశాబ్దీ ఉత్సవాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ సాహితి ఉమ్మడి జిల్లా దశాబ్దీ ఉత్సవాలను డిసెంబర్ 1న నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు ఖాజా మైనద్దీన్, ప్రధాన కార్యదర్శి కొప్పోలు యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలను మహబూబ్ నగర్లోని వాగ్దేవి కళాశాలలో వచ్చేనెల 1న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసిద్ధ రచయిత, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. నాలేశ్వరం శంకర్, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన, ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు..

రాజా రాంచరణ్ ఎంపిక

- రెండోసారి రాష్ట్ర జట్టులో చోటు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలోని కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన కె.రాజా రాంచరణ్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. కోల్ కోత్తాలో ఈ నెల 29 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు జరిగే 39వ యూత్ నేషనల్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్‌కు ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లోని కీ స్టోన్ అకాడమీలో ప్రత్యేక కొచింగ్ క్యాంపులో మెరుగైన ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. రాంచరణ్ గత ఐదేళ్ల నుంచి బాస్కెట్ బాల్ లో విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. 2022లో పాండిచ్చేరిలో జరిగిన సబ్ జూనియర్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాడు. ఆయన ఇప్పటివరకు ఆరుసార్లు రాష్ట్రస్థాయి టోర్నీల్లో పాల్గొన్నాడు. ఇటీవల ఎస్ జి ఎఫ్ అండర్ -17 విభాగం కు హైదరాబాద్ జట్టుకు రాజా రామ్ చరణ్ కెప్టెన్ గా వ్యవహరించి రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ లో జట్టు రన్నరప్ గా నిలవడంలో తన వంతు పాత్ర పోషించాడు. రాజా రాంచరణ్ జాతీయస్థాయికి ఎంపికకావడంపై జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మక్సూద్ బిన్ అహ్మద్ జకీర్, కార్యదర్శి నసరుల్లా హైదర్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు 'చెకుముకి' జిల్లా సంబురాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలను మహబూబ్ నగర్ జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10:00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులు ఈ సంబురాల్లో పాల్గొననున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు అందరూ జిల్లా స్థాయి సంబరాల్లో పాల్గొనాలని వారు కోరారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాం

- ఎస్ఐ శేఖర్ రెడ్డి



నవతెలంగాణ - మహమ్మదాబాద్/ గండీడ్

ఉమ్మడి మండలంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టడం జరిగిందని మహమ్మాదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహమ్మాదాబాద్, గండీడ్ మండలంలో అక్రమంగా ఇసుక వ్యాపారం జరుగుతుందని కొంత మంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని అందులో వాస్తవం లేదన్నారు. ఎక్కడైనా తమకు తెలియకుండా ఇసుకను తరలిస్తే తమ దృష్టికి వచ్చిన వెంటనే ట్రాక్టర్లను పట్టుకొని కేసులు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా ఇసుక తరలిస్తున్న సమాచారం ఉంటే 100 కు ఫోన్ చేయాలని కోరారు.

జాతీయస్థాయి కరాటే పోటీలలో ..

మిడ్జిల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - మిడ్జిల్

ఈ నెల 24వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీలోని చంద్ర గార్డెన్‌లో నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జీకే మాస్టర్ షో టో కాన్ కరాటే దూ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో మండల కేంద్రమైన చెందిన సెంటి మేరీ హై స్కూల్ విద్యార్థులు ఈ పోటీలలో ప్రభంజనం సృష్టించే ఛాంపియన్షిప్ అందుకున్నారు. బుధవారం పాఠశాల యజమాన్యం, తల్లిదండ్రులు , విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జోసెఫ్ మాట్లాడుతూ జడ్చర్లలో నిర్వహించిన కరాటే పోటీలకు వివిధ రాష్ట్రాల జిల్లాల నుంచి విద్యార్థులు పోటుపడ్డారు. ఈ పోటీలలో మన మిడ్జిల్‌కి చెందిన సెయింట్ మేరీ హై స్కూల్ కి చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రథమ ఘనపరిచి బంగారు వెండి పథకాలు సాధించడమే కాకుండా గ్రాండ్ ఛాంపియన్ సాధించడం చాలా గర్వకారణమని అన్నారు. సీనియర్ కరాటే మాస్టర్ మొహమ్మద్ గౌస్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. వీరిలో కటాస్ విభాగంలో నిల్వ నాయక్ ఆలీషా ఉమేర్ బంగారు పతకాలు అంజి సనా వెండి పతకం మాళవితా నేహా కాంస్య మెడల్ వీరితో పాటు అండర్ -12 ఇయర్స్ కటాస్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటి మేరీ హై స్కూల్ డైరెక్టర్ సీనా జోసెఫ్, రవికుమార్, దుర్గాభవాని,లింగం, తల్లిదండ్రులు జాంగిర్ సిబ్బంది పాల్గొన్నారు.



అనుమతి లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవ తెలంగాణ - మహమ్మదాబాద్

అనుమతిలేని పాఠశాలపై వెంటనే చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న గ్లోబల్ పంచశీల పాఠశాల ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను నడుపుతున్నారని బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాల నుంచి గ్లోబల్ హై స్కూల్,పంచశీల హై స్కూల్ అనే పేరు పెట్టి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలో విద్యార్థులను అడ్మిషన్లు ఎలా చేసుకుంటారని ఆరో పించారు. అనుమతులు లేకుండా ఇన్ని సంవత్సరాల నుంచి పాఠశాలను నడిపిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోనఫైడ్ కావాలంటే ఏ స్కూల్ మీద ఇస్తారు.. బోనఫైడ్ అని ప్రశ్నిం చారు. అనంతరం ఎంఈఓ రాజు నాయక్‌కు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకట దుర్గాప్రసాద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి వికటించిన మధ్యాహ్న భోజనం

- 240 మందికి పైగా అస్వస్థత
- ఆస్పత్రిలో చేరి చికిత్సలు తీసుకుంటున్న వైనం
- వరుస ఘటనల పట్ల హైకోర్టు సీరియస్



నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మాగనూరు జెడ్పీ హైస్కూల్ ఫుడ్ పాయిజన్ ఘటనపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వారం రోజుల వ్యవధిలో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ అయితే అధికారులు నిద్రపోతున్నారా? అని సీజే ప్రశ్నిం చారు. పిల్లలు చనిపోతే కానీ స్పందించరా? అని ప్రభుత్వంపై న్యాయమూర్తి మండిపడ్డారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం..అధికారుల నిర్లక్ష్యాన్ని సీరియస్‌గా తీసుకోవా ల్సిందేనని అభిప్రాయపడ్డారు. కాగా, హైకోర్టు ప్రశ్నలపై స్పందించిన ప్రభుత్వ తరపు న్యాయవాది.. వారం రోజుల్లో ఈ ఘటనపై కౌంటర్ దాఖలు చేస్తామని కోరారు. ఈ అభ్యర్థనపైనా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం రోజులు ఎందుకని ప్రశ్నించింది. ఆదేశాలు ఇస్తే కానీ అధికారులకు పనిచే యడం చేతకాదా? అంటూ హైకోర్టు ధర్మాసనం సీరియస్ అయ్యింది. మాగనూరు జడ్పీ హైస్కూల్‌లో వరుసగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం తల్లిదండ్రులను కలవరపెడుతోంది. ఈ నెల 21 మంగళవారం మొదటిసారి ఫుడ్ పాయిజన్ కావడంతో వందమంది విద్యార్థులకు పైగా అస్వస్థకు గురయ్యారు. నాసిరకమైన గుంట వల్ల వచ్చిన ఇన్ఫెక్షన్ వల్ల ఫుడ్ పాయిజన్ అయిందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. మరుసటిరోజు బుధవారం మరోసారి ఫుడ్ పాయిజన్ కావడంతో వందమంది మంచం పట్టారు. వాంతులు విరేచనాలు ఆస్పత్రుల పాలయ్యారు. ఈ సారి అన్నంలో పురుగులు ఉన్నాయని అందుకే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని నమ్మబలికారు. మంగళవారం 26 మరో 40 మంది అస్వస్థతకు ప్రయాణం. ఈసారి పాయిజన్ ఎలా జరిగిందో నిర్ధారణకు రాలేకపోయారు. 9 10వ తరగతి విద్యార్థుల చేత ఓ కమిటీ ఏర్పాటు చేశారు. ఏమి చేసినా 560 మంది విద్యార్థులలో 215 మంది విద్యార్థులు మాత్రమే పాఠశాలకు వచ్చారు. మొదటిసారి ఫుడ్ పాయిజన్ కాగానే బాలికల హాస్టల్ నుంచి వంట మనుషుల భోజనాలు చేయించారు. అయినా రెండుసార్లు ఫుడ్ పాయి జన్ కావడంతో అధికారులు తల్లులు పట్టుకు ంటున్నారు. ఇటీవల మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన జరిగి వారం రోజులు కాకుండానే.. అదే స్కూల్‌లో మళ్లీ 29 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం (నవంబర్ 26) స్కూల్‌లో మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులు ఇళ్లకు తిరిగి వెళ్తున్న సమయంలో ఒకరి తర్వాత ఒకరుగా వాంతులు చేసుకున్నారు. గమనించిన స్కూల్ టీచర్లు వారిని స్థానిక పీహెచ్‌సీకి తరలించి ట్రీట్‌మెంట్ ఇప్పిం చారు. మొత్తం 29 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా.. వారిలో 7 విద్యార్థులు వెంటనే కోలు కున్నారు. మిగిలిన 22 మందిని మెరుగైన చికిత్స కోసం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహబూబ్‌నగర్ 79 ప్రాథమిక 1095 ప్రాథమిక ఉన్నత 287 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. మొత్తం విద్యార్థులు 1, 45,750 మంది ఉన్నారు. నాగర్ కర్నూల జిల్లాలో 638 ప్రాథమిక 218 ప్రాథమిక ఉన్నత 236 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో లక్ష 17572 మంది విద్యార్థులు చదువుతున్నారు. వనపర్తి జిల్లాలో 370 ప్రాథమిక 130 ప్రాథమిక ఉన్నత 1092 ఉన్నత పాఠశాలల పరిధిలో 86,76 మంది విద్యార్థులు చదువుతున్నారు. గద్వాల జిల్లాలో 294 ప్రాథమిక 144 ప్రాథమిక ఉన్నత 154 ఉన్నత పాఠశాలల పరిధిలో 1, 00956 మంది విద్యార్థులు చదువుతున్నారు. నారాయణపేట జిల్లా పరిధిలో 359 ప్రాథమిక 152 ప్రాథమిక ఉన్నత 139 ఉన్నత పాఠశాలల పరిధిలో 91365 మంది విద్యార్థులు చదువుతున్నారు.

నిర్వహణ లోపభూయిష్టం..

మధ్యాహ్న భోజన విషయంలో నాసిరకం పదార్థాలతో పాటు వంట. వడ్డన లోప భూష్టంగా ఉందనే ఈ మసలు వస్తున్నాయి. వంట గదులు లేక అనేక చోట్ల ఆరుబయట వంట చేయడంతో పాటు వడ్డన కూడా బయటనే చేస్తున్నారు. దీనివల్ల అనేక పురుగులు ఆకులు అలములు ఆహార పదార్థాలపై పడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉపాధ్యాయులు బాధ్యులు ఎవరు వంటలపై నిగా పెట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. వంట పాత్రలు కడగకపోవడం కూరగాయలు శుభ్రం చేయకపోవడం తదితర కారణాల వల్ల ఫుడ్ పాయిజన్ అవుతుందని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన వంటలు బాధ్యులను ఏర్పాటు చేసి ఫుడ్ పాయిజన్ నివారించాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

ఇన్‌చార్జీలుగా ఉపాధ్యాయులు ఉండాలి..



మధ్యాహ్న భోజన నిర్వహణ విషయంలో పూర్తి బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలి. ముఖ్యంగా ఒకరు ఇన్‌చార్జీగా ఉండివం టావార్చును పరిశీలించాలి. ఆసరక మైన కూరగాయలు పరిశుభ్రంగా కడుగు తున్నారా లేదా ఆరుబయట వడ్డన చేస్తే జరిగే అనర్థాల పట్ల జాగ్రత్తలు తీసు కోవాల్సిన అవసరంఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మాగనూరు లాంటిఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

- ప్రశాంత్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి , మహబూబ్‌నగర్ .

విద్య, వైద్య విధానాన్ని పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను స్పెషల్ ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు సందర్శించి ఆసుపత్రిలో వైద్య సేవలపై వివరాలు సేకరించి వైద్యం అందించే విదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి వైద్యాధికారి డాక్టర్ రఫిక్ అహ్మద్ సిబ్బందితో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రికార్డులను చూశారు. వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెలలో ఎన్ని కాన్పులు జరిగాయి అని అడిగారు.లేబర్ రూమ్ కూడా చూశారు కాన్పు అయినటువంటి అయినట్టు వారిని యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు. కాన్పుకొచ్చిన వాళ్ళందరూ మాకు మంచిగనే ఉందని తెలిపారు. అదే విధంగా ల్యాబ్ రూము గాని డ్రగ్ స్టోర్ రూమ్ వ్యాక్సిన్ మెయింటైనింగ్ రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ సెంటర్‌ను సందర్శించారు సిబ్బంది అభిప్రాయములను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని సేవలకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోధన ప్రమాణాలు ఎలా ఉన్నాయో విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. కస్తూరిబా గాంధీ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు , ఎంపీడీవో జయరాం నాయక్ , ఎంఈఓ నాగ్య నాయక్ , ఎంపీఓ భద్రు నాయక్ , ఏపీఓ జ్యోతి , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ అహ్మద్, ఎంపీహెచ్వో రాములు, ఎంఎల్ఎచ్పీ డాక్టర్ తేజశ్రీ ,శ్రీనివాసులు, స్వామి సూపర్వైజర్, ఏఈ శమీ ఉల్లాఖాన్ , పంచాయతీ కార్యదర్శులు నరేష్ నరెందర్ , ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూంలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - బాలానగర్

గత ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మించ తలపెట్టిన డబల్ బెడ్ రూమ్ లో అసంపూర్తిగా ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బుధవారం మండలలోని పెద్దయిపల్లిలోని డబుల్ బెడ్ రూంలను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లో అశ్లీల కార్యక్రమాలకు, మందుబాబులకు అడ్డాగా మారాయని వాపోయారు. గత ప్రభుత్వం అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ లు కేటాయించకుండా అనరులకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వడం వల్లే ఇలా జరుగుతుందన్నారు. వీటిపై వెంటనే సమీక్ష జరిపి అర్హులైన పేదలకు కేటాయించాలని సంబంధిత అధికారులతో హౌసింగ్ ఏఈ జడ్చర్లతో బాలనగర్ మండల తహసీల్దార్‌తో చర్చించారు. అధికారులు అక్కడ అన్ని పనులు పూర్తయి త్వరలోనే మిగతా కొన్ని పనులు ఉన్నాయని, అవి కూడా త్వరలో పూర్తిచేసి అర్హులైన పేదలకు అందిస్తామని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె.వి మధు, రమేష్ నాయక్,వెంకటయ్య, రొయ్యల సతీష్, కారూరి రాము, పబ్బ శ్రీకాంత్, చంటి, రాఘవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిములు



నవతెలంగాణ - మిడ్జిల్

కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అర్ నరసింహులు, కస్తూర్బా ప్రత్యేక అధికారి కవిత అన్నారు. కేజీబీవీ,యు. ఆర్.ఎస్, సర్వశిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్‌తో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలు పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలలు, యు.ఆర్.ఎస్, మరియు సర్వ శిక్ష ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరారు . కస్తూర్బా పాఠశాల ఉపాధ్యా యులతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వాలు కనీస వేతనాలను కూడా అమలు చేయక పోవడం చాలా బాధాకరమని విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్తో రెండు రోజులు మధ్యాహ్న భోజనం విరమం సమయంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నిరసనలు అనంతరం స్థానిక ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేస్తామని , జిల్లా స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని పేర్కొన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయకపోతే సమ్మె కైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘం నాయకులు, మిడ్జిల్ టీఎస్ యూట్యూబ్ మండల అధ్యక్షులు వెంకటయ్య , ప్రధాన కార్యదర్శి . రమేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ అభివృద్ధి కమిటీ



నవతెలంగాణ - నవాబ్ పేట

గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పుట్టి ఆంజనేయులు, వైస్ చైర్మన్ గా టంకర నిరంజన్ లను జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నియమించడం జరిగిందని ట్రస్ట్ చైర్మన్ నర్సింహచారి సుధాకర్ చారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి జేకే ట్రస్టు ద్వారా ఖర్చు పెట్టాలనుకున్న రూ.50 లక్షలను అభివృద్ధి కమిటీ ద్వారానే ఖర్చు చేయడం జరుగుతుందని గ్రామంలో ప్రభుత్వపరంగా జరిగే అభివృద్ధి పనులను కూడా పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి స్వచ్ఛందంగా పనిచేయుటకు ముందుకు వచ్చే 12 మందిని డైరెక్టర్లుగా నియమించి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.

మిడ్జిల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు శ్రీకారం



నవ తెలంగాణ - మిడ్జిల్

త్వరలో మిడ్జిల్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు అధికారులు వెల్లడించారు.బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను కల్వకుర్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణి, వైస్ ప్రిన్సిపాల్ వాణి లు పరిశీలించారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేసిన కృషి ఫలించనున్నదని, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మిడ్జిల్ ప్రభు త్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించి అధికారులు ఫీజబుల్టి సర్టిఫికెట్ ఇచ్చేందుకు అవసరమైన వివవరాలు సేకరించారు. కళాశాల ఏర్పాటులో తీసుకోవాల్సిన చర్యలతో పాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలు తదితర అంశా లపై స్థానిక విద్యాశాఖ అధికారులతో పూర్తి వివరాలు సేకరించారు. విద్యార్థుల లభ్యత, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఇంటర్ కళాశాలల వివరాలు ,విద్యార్థుల సంఖ్య జిల్లా ఇంటర్ బోర్డ్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇది కాక భవన నిర్మాణానికి కావల సిన స్థలంకు ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ కళాశాల ఏర్పా టుకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు మిడ్జిల్లో ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కోసం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన విజ్ఞాపన మేరకు.. సానుకూలంగ స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి మిడ్జిల్ మండల ప్రజలు , విద్యార్థి సంఘాలు , తల్లిదండ్రులు , విద్యాభి మానులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ తీర్పతయ్య , స్థానిక కాంగ్రెస్ నాయకులు, మిడ్జిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి , మిడ్జిల్ మాజీ సర్పం చ్ శారద వెంకటయ్య , మిడ్జిల్ మా జీ ఎంపీటీసీ గౌస్ , మల్లికార్జున రెడ్డి, సాయిలు, జిల్లా ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ , మండల నాయకులు రాముగౌడ్ , శివ , రమేష్, జహంగీర్ , ఎడ్ల శంకర్ తదితరులు ఉన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దయిపల్లి శివారులో గల దుందుభి ఆ వాగుపై ఉన్న అయ్యప్ప దేవాలయంలో బుధవారం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కటికే రాజు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. అనంతరం గురుస్వామి రైల్వే శీను స్వామి మాట్లాడుతూ ప్రతి రోజు దా దాపు 180 మంది అయ్యప్ప భక్తులు మాలాధారణ చేసిన వారందరికీ ప్రతి రోజు అన్నదానం నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. రహదారి గుంట వెళ్లే స్వాముల కూడా అన్నదానం సమకూరుస్తున్నట్లు తెలిపారు. సీనియర్ గురుస్వామి సాయిరెడ్డి. రవీందర్ రెడ్డి, తిరుపతి, భూపాల్ రెడ్డి, గుడిసెల యాదయ్య, ఆచారి, స్వాములు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ -వనపర్తి

కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఏదుల మండల పరిధి లోని చెన్నారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుం దని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

జిల్లా వైద్యాధికారికి సన్మానం



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అల్లే శ్రీనివాసులను బుధవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య విస్తరణాధికారులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి మాట్లా డుతూ సమిష్టిగా ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని బాధ్యతతో నిర్వహించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు శ్రీనివాస్, జి.సురేష్‌కుమార్, ఆరోగ్య విస్తరణాధికారులు రవీందర్‌గౌడ్, విద్యాసాగర్, చంద్ర య్య, దామోదర్, శ్రీనివాస్ కొండ, హెల్త్ సూపర్ వైజర్లు నరసింగరావు, ఓం ప్రకాష్, సురేందర్‌గౌడ్ , రాములు తదితరులు పాల్గొన్నారు.

బాలికలపై వివక్ష చూపొద్దు: ఎస్పీ గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

బాలికలపై వివక్ష చూపొద్దని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆడపిల్లలు అసమాన తలను అధిగమిస్తూ ముందుకు సాగాలన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్నారని తల్లిదండ్రులు ఆడపిల్లలను కూడా మగపిల్లలతో సమానంగా చదివించాలన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా మహిళల పురోగతి కూడా ఎంతో ముఖ్యమన్నారు ఆడపిల్ల చదువుకుంటే తమ పిల్లలకు సమాజం పట్ల అవగాహన కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఆడపిల్లలకు సమాజంలో జరుగుతున్న మంచి చెడులతో పాటు ఆపద వస్తే వాటిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై అవగాహన కల్పించాలన్నారు. నేడు కుటుంబ ఆర్థిక భారాలను సైతం పురుష శక్తితో సమానంగా స్త్రీ శక్తి లాగుతోందన్నారు. విద్యార్థినులు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఫోన్ చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. ముందుగా అన్ని శాఖల అధికారులతో కలిసి చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాంబాబు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చెన్నమ్మ తామస్, గురుకుల ప్రిన్సిపల్ సరస్వతి, డీఆర్డిపి ప్రభాకర్, సఖి సిఏ కవిత, భరోసా శిరీష, సౌజన్య, వనజ, విజయ్‌కుమార్, విష్ణు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

మహిళలపై హింసను వ్యతిరేకించాలి

• ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి



సదస్సులో మాట్లాడుతున్న అరుణజ్యోతి

నవతెలంగాణ- వనపర్తి

సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి పిలుపునిచ్చారు. హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎస్సీ మేనేజ్‌మెంట్ హాస్టల్లో బుధవారం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు అరుణజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక రూపంలో మహిళల మీద హింస, అత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని, పాలకులు ఎవరు మారినా మహిళలపై జరిగే హింసని అరికట్టలేకపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు. మహిళలపై అత్యాచారాలకు హింసకు మూల కారణమైన మద్యం, డ్రగ్స్, మత్తు పానీయాలను, పబ్బులను నియంత్రించడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మను ధర్మ శాస్త్రాన్ని ఆచరణలోకి తేవాలని మహిళలు వంటింటికే పరిమితం కావాలని, భర్తకు సేవ చేయడం పిల్లలను కనడం మాత్రమే భార్య పని అని ప్రచారం చేయడం మహిళలపై జరుగుతున్న హింసకు ప్రధాన కారణమన్నారు. చట్టాలు ఎన్ని చేసినా అవి రాజకీయ నాయకులకు డబ్బున్న వాళ్లకు చుట్టాలు గా మారాయన్నారు. మహిళలకు రక్షణ కల్పించలేక పోతున్నాయని ఆమె విమర్శించారు. మహిళా సాధికారతకు పార్లమెంటులో 33 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలన్నారు. మహిళల ఆరోగ్యానికి విద్యకు కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలని ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఉమ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

• జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి



వండిన పదార్థాలను పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ- వనపర్తి

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం వన పర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా కూరగాయలు ఇతర ఆహార పదార్థాల నాణ్య తను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వండిపెట్టిన ఆహార పదార్థాలను మెస్ కమిటీ సభ్యులు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు గాని బా గో లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. విద్యార్థులు ప్లేట్లు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ నిర్వాణ కచ్చితంగా పాటించాలని లేనిచో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు భోజనం వాడేటప్పుడు ఫిల్టర్ నీళ్ల వాడాలని తాగడానికి కూడా ఫిల్టర్లు నీళ్లనే ఉపయోగించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో తేడా వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం. నరసింహ, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ,యూఆర్ఎస్ ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది

నవతెలంగాణ- వనపర్తి

మినిమం టైం స్కేల్ సాధన కోసం జరిగే దశల వారి పోరాటం బుధవారం వనపర్తి జిల్లాలో జయప్రదం అయినట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్‌గౌడ్, డి.కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎండి. హమీద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కె.జి.బి.వి.) పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలలు (యు.ఆర్.ఎస్) సర్వ శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారి పోరాటంలో భాగంగా బుధవారం జిల్లాలోని వనపర్తి, పాన్‌గల్ గోపాల్‌పేట్, వీపనగండ్ల, పెద్దమందడి, కొత్తకోట, రేవల్లి, ఆత్మకూరు, చిన్నంబావి, మదనాపురం, అమరచింత, గణపురం,పెబ్బేరు, శ్రీరంగా పూర్ తదితర కేజీబీవీ పాఠశాలల ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు, ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు కనీస వేతనాన్ని మంజూరు చేయాలనే ఏకైక డిమాండ్‌తో టీఎస్‌యుటీఎఫ్ ఆధ్వర్యంలో దశాలవారి పోరాటం కొనసాగు తుందని పాఠశాల స్థాయి నిరసనలు ఎమ్మెల్యేలకు, వినతి పత్రాలు, జిల్లా స్థాయిలో రిలే నిరాహార దీక్షలు, బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

మోడల్ కళాశాలలో నాస్‌పై శిక్షణ



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మోడల్ కళాశాలలో బుధవారం నాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ తెలిపారు. వనపర్తి జిల్లా విద్యాశాఖ తరపున 50 మంది విద్యార్థులకు నాస్ శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డీసీఈబీ ఛైర్మెన్ చంద్రశేఖర్, ఏఎంఓ మహానంది, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, అధ్యాపకులు చిన్నయ్య, డా. బుచ్చయ్య, కమలాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెబ్బేరు

శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబాలాపురం అంబేద్కర్ కాలనీకి చెందిన జయరాం అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించి రూ.5వేల ఆర్థిక సాయం చేయాలని కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. దీంతో మండల కాంగ్రెస్ నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కంబాలపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, క్రెషర్ శాంతయ్యతో కలిసి నగదు అందజేశారు.

మతోన్మాద శక్తులతో రాజ్యాంగానికి ప్రమాదం

• రాజ్యాంగ రక్షణ మనందిరి బాధ్యత
• కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు



సదస్సులో మాట్లాడుతున్న స్కైలాబ్ బాబు

నవతెలంగాణ- వనపర్తి

రాజ్యాంగాన్ని మొక్కుతూ దాని మౌలిక పునాదులు పెకిలించే రాజ్యాంగ వ్యతిరేక మతోన్మాదుల చేతుల్లో మన రాజ్యాంగం బందీ అవుతుందని, రాజ్యాంగ రక్షణకు నేటి యువతరం నడుం బిగిం చాలని కేవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి పట్టణంలో రాజ్యాంగం సామాజిక న్యాయం అనే అంశం పై కేవిపిఎస్ ఆధ్వర్యంలో బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారతదేశం లోని అనేక కులాల, మతాల, భాషల జాతులను ఒకే విలువతో కూడినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని అందించాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భారత రాజ్యాంగాన్ని మొత్తం అవగాహన చేసుకోవాలంటే మొదటగా ఉన్న ప్రియాంబుల్ సరిపోతుంది. ఇంత గొప్ప రాజ్యాంగాన్ని ఈ మతోన్మాద శక్తులు రోజుకో పేజీ చొప్పున తీసివేస్తూ, వీరి పరిపాలనలో దళిత ఆదివాసి మైనార్టీ ప్రజలపై దాడులు, హత్యలు అత్యాచారాలు చేస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ఉన్నది. బహిరంగంగా రాజ్యాంగాన్ని మొక్కుతూ వెనుక నుండి రాజ్యాంగాన్ని మార్చి వారి యొక్క మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుంది దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రశ్నించే మేధావులను దేశద్రోహం కేసు కిందలి జైళ్లలో నిర్బంధిస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను తీసివేయాలని ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేల ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేసి కోట్ల సంఖ్యలో నిరుద్యోగులను చేసింది. అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉన్న ఉద్యోగాలను తొలగిస్తుంది. వీరి నిరంకుశ పాలనను అడ్డుకోవాలి. మనం రాజ్యాంగాన్ని రక్షించుపోవాలంటే, కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అవలంబించే ఆర్థిక, సామాజిక, మతతత్వ విధానానికి వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, వార్డెన్లు సత్యనారాయణ, గోపాల్ నాయక్, సంతోష్ మాట్లాడారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు శరత్, బీసన్న, రంజిత్, మధు, పీఎస్ఎం జిల్లా అధ్యక్షులు నంది మల్ల రాములు, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రైతు సదస్సు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో గురువారం రైతు సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న రైతు సదస్సులో వ్యవసాయ శాస్త్రవేతలు ఆధునిక వ్యవసాయం, సాంకేతిక పనిముట్లపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ద్వారా వనపర్తి జిల్లాలోని ప్రతి మండలం నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేద్దాం

• మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

మహబూబ్ నగర్‌లో ఈనెల 30న నిర్వహించే రైతు సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో అధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ పశుసవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి 30 వరకు, 150 స్టాళ్లతో వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తుల ను ఏర్పాటుచేసి ప్రదర్శిస్తారని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సాంకేతికతపై పయనించాలన్నారు. ఈ సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ జిలెల చిన్నారెడ్డి, పార్లమెంటు సభ్యులు మల్లు రవి, జిల్లా ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని కావున రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సదస్సుకు తరలి రండి

నవతెలంగాణ-పెబ్బేరు

మహబూబ్‌నగర్‌లో ఈనెల 30న నిర్వహించే రైతు సదస్సుకు మండల రైతులు తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సదస్సులో భాగంగా ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసా య శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ అధర్వంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. కావున సదస్సుకు మండలం నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

దీక్ష దివస్ స్ఫూర్తితో పోరాడాలి

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన దీక్ష దివస్ ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారని అదే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువన గిరిజిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 29 2009న కేసీఆర్ దీక్ష వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలు నేడు కేసీఆర్ వైపు చూస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా స్థానిక సంస్థల, జనరల్ ఎన్నికలలో బీఆర్ఎస్ విజయడంకా మోగిస్తుందన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధించడమే కాకుండా పదేండ్లలో తెలంగాణ నవనిర్మాణం చేశామన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి అధికారం అప్పగించిన ప్రజలు నేడు హరిగోస పడుతున్నాంన్నారు. అందుకే దీక్ష దివస్ స్ఫూర్తితో ప్రజల తరపున పోరాడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసాలను గ్రహించి నేడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నార రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 29న జరిగే దిక్ష దివస్ సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు, పాలు పంచి, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించాలని పార్టీ శ్రేణు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వామన్ గౌడ్ , వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, పెండెం కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, విశ్వేశ్వర్ , కృష్ణ నాయక్, రఘుపతి రెడ్డి, వనం రాములు, వేణు ,విజయ్‌కుమార్, రాళ్లకృష్ణయ్య, రఘుపతి రెడ్డి, చంద్రశేఖర్ , జత్రునాయక్, ఉస్మాన్, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం మండల స్థాయి తరగని శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల తెలుగు మీడియం విద్యార్థిని చందన, కల్వరాల ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ మీడియం పదో తరగతి విద్యార్థి అభినవ్ మండల స్థాయిలో మొదటి స్థానం నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్ బహుమతులు అందజేశారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 30వ తేదీన వనపర్తిలో నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. అభినవ్‌ను ప్రధానోపాధ్యాయుడు రాజవర్ధనాచారి, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్‌టి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలరాముడు, ఆయా పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

నవతెలంగాణ-ఆత్మకూరు

మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అరెస్టును నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు పట్టణంలోని గాంధీచౌక్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా చిట్టెంను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా రాస్తారోకోకు అనుమతి లేదని పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు జానకి రాముడు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మొగిలి శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కాలేజీ తనిఖీ



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని రికార్డులను పరిశీలించారు. ఒకేషనల్ విద్యార్థులకు జరుగుతున్న శిక్షణ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్య వర్ధన్ రెడ్డి, సీనియర్ అధ్యాపకులు టీ.జే.విశ్వేశ్వర్, అధ్యా పక సిబ్బంది పాల్గొన్నారు.

దళారుల నమ్మి రైతులు మోసపోవద్దు

• జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్



నవతెలంగాణ- వనపర్తి

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. సోమవారం పానుగల్ మండలంలోని నిజామాబాద్ గ్రామంలో సింగల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం సన్నరకంకు రూ. 500 బోనస్ ఇస్తుండడం తో రైతుకు అదనంగా ఆదాయం వస్తుందని గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమం లో ఏవో రాజ వర్ధన్ , సీఈఓ భాస్కర్ గౌడ్, ఏఈఓ శైలజ,. ఓమండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి, మాజీ సర్పంచ్ జయరాములు సాగర్, నాయకులు, పుల్లారావు, రామ్‌చందర్, నరేందర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గణేష్. రైతులు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు
- మై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వరరావు

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరా దేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా పూర్వ విద్యార్థులు మూడురోజుల ఘనంగా కార్యక్రమాలు నిర్వహించడంలో మొదటి రోజు ఆ కళాశాలలో చదువుకున్న ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, చైర్మన్ మై హోమ్ గ్రూప్స్ జూపల్లి రామేశ్వరరావు, ఫార్మర్ డైరెక్టర్ ఐఐటి ఢిల్లీ బైట్స్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.రామ్ గోపాల్ రావు, డైరెక్టర్ ఆఫ్ సోషల్ ఎడ్యుకేషన్ నరసింహా రెడ్డి వీరితో పాటు ప్రముఖులు పాల్గొన్నారు. వారు చదువుకున్న రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కళాకారులు పాటలు పాడి అహ్లాదపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సురభి వంశస్థులు విద్యా వ్యాప్తి కోసం ఆర్ఐడీ పాఠశాలను అంకితం చేశారని వీటితో పాటు ఓటు ప్రాంగణం జఫర్ మైదానం ప్రభుత్వ ఆస్పత్రి ఇచ్చారన్నారు. అప్పటి చదువులు క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్య ఉండేదని, ఇప్పుడు అన్నీ ఉన్నా చదువులు చతుబండలు అయ్యాయన్నారు. తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచకపోతే డ్రగ్స్ చేత మహమ్మారి బారినపడి పాడవుతున్నారన్నారు. గొప్ప చదువులు చదివి ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లి ఈరోజు ఒక స్థాయిలో ఉండి ఈరోజు అందరం కలిసిపోవడం సంతోష దయకమన్నారు. దీనికి మొత్తం కారణం మై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వరరావు సహకారాలు అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. సమాజానికి మేలు చేసే విధంగా కొల్లాపూర్ నియోజకవర్గం భారత దేశంలోని ఆదర్శంగా ఉండే విధంగా ఆచంచి ఆకాంక్షిస్తున్నానన్నారు. మై హోమ్ అధినేత మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు బాటలు చూపే విధంగా పాఠశాలలు ఉన్నాయని అపూర్వమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు అందరం ఒకసారి కలవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రావీణ్యతలో సాయసాకారాలు అందిస్తున్నారని, కొందరు ఆర్థికంగా ముందుకొస్తే మరికొందరు తమ చేతలతో కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నారన్నారు. అందరి కలిసికట్టుగా చేసే పని చేసి ఒక రూపంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగిద్దామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల వరకు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు

- తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్.తరుణ్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో కల్తీ ఆహారం తిని పేద పిల్లలు ఆస్పత్రుల పాలవుతుంటే, ప్రాణాలు కోల్పోతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం పెళ్ళిళ్ళు, పేరంటాలని ఢిల్లీలో తిరుగుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల కార్యదర్శి సులిగిరి తరుణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నోసార్లు వసతి గృహాలలో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ జరిగాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు ఈ నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారోనని ప్రభుత్వంపై మండిపడ్డారు. మొన్న సోమవారం ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన బాలిక మృతిని తలుచుకుంటే విద్యార్థుల తల్లిదండ్రులలో భయం పుట్టిస్తుందంటూ ఆయన పేర్కొన్నారు. అందుకు గాను తక్షణమే రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిని నియమించాలన్నారు. పేద విద్యార్థుల ఆరోగ్యం పట్ల కనీస బాధ్యత ఉందా అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని తీరును విమర్శిస్తూ, తక్షణమే అధికారులు ఇకపై ఎక్కడ కూడా ఫుడ్ పాయిజన్ కాకుండా చూడాలని కోరారు. విద్యాశాఖను సీఎం చేతుల్లోనే పెట్టుకో వడం విడ్డూరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోమారు ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ జరిగిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులచే ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలో పురాతక వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘట స్థలాన్ని కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు బుధవారం పరిశీలించారు. నిందితులను వెంటనే శిక్షించాలని కొల్లాపూర్ టౌన్ సీఐకి ఫోన్ చేసి తెలిపారు. కోడేరు ఎస్సై గోకారి నింధితులను వెంటనే శిక్షిస్తామని, అందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

'మెనూ ప్రకారం భోజనం అందించాలి'


నవతెలంగాణ-తెలకపల్లి



ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని నిర్వాహకులు మెనూ ప్రకారం అందించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు ఆవంచ సాల్వాచారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు పరిశుభ్రత పాటించే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రైతులు పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం'

నవతెలంగాణ-వంగూరు



రైతుల పండించిన వారి ధాన్యాన్ని పక్కాగా కొనుగోలు చేస్తామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఓబులేష్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని సర్వారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు. రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు అమ్మాలని సోనా ధాన్యానికి రూ.500 బోనస్ వర్తిస్తుందన్నారు. కల్వకుర్తి మార్కెటింగ్ వైస్ చైర్మన్ పండితు రావు, ఏపీఎం చంద్రయ్య, ఏపీఓ శివశంకర్ గౌడ్, ఏఈఓ, సీసీ శంకర్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వే నమోదును పరిశీలించిన..


నవతెలంగాణ-వెల్దండ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే కంప్యూటర్ నమోదును ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో సత్యపాల్ రెడ్డితో కలిసి తహసిల్దార్ కార్తీక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారు నమోదును పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తప్పులు లేకుండా చూసుకోవాలని ఆపరేటర్లకు సూచించారు. త్వరగా పూర్తి చేయాలని సూచిం చారు. వారి వెంట మండల పంచాయతీ అధికారి లక్ష్మణ్, ఈసీ దేవేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి గిరి ఉన్నారు.

బాధితునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ నెంబర్ శంకర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్ పరామర్శించిన ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుజ్జుల పరమేష్ వారికీ ఖర్చులు కొరకు రూ.వేలు ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు గాడిలా రాంప్రసాద్, చౌట రామ్, డీజీ.శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం : ఎస్సై

నవతెలంగాణ-తెలకపల్లి



సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని స్థానిక ఎస్సై బి.నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో తెలకపల్లి పోలీస్, షీ టీం, భరోసా కేంద్రం వారి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ షీ టీం ప్రాముఖ్యత, షీ టీం ఏ విధంగా పనిచేస్తుంది, మహిళలపై జరిగే నేరాల గురించి, మొబైల్ ఫోన్ ద్వారా ఇంస్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ లాంటి సోషల్ మీడియా అప్లికేషన్‌తో గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయం ఏర్పాటు చేసుకొని వాటి వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. అదేవిధంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య వచ్చినట్లయితే షీ టీం నెంబర్ 87 12657676 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షీ టీ ఇన్చార్జి ఉమెన్ ఎస్సై విజయలక్ష్మి, వెంకటయ్య భరోసా కో-ఆర్డినేటర్ శ్రీలత, జ్యోతి, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి కోసం సదస్సులు

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 28, 29, 30 మూడు రోజుల పాటు జరగబోయే రైతుల పండుగ కార్యక్ర మం సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కోసం, వారు పండించే రకరకాల పంటల కోసం ఆ పంటలకు ఉపయోగపడే పరికరాలు, పనిముట్లలను వాడే విధానంపైన అవగాహన సదస్సు జరుగుతుందన్నారు. అలాగే ఈనెల 30లోగా రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిపోయిన రైతు ఋణ మాఫీ గురించి రైతులందరికి తీపి వార్త చెబుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించిన వరి పంటకు ప్రతికింటాల్‌కు రూ.500ల బోనస్ ఇవ్వటం కూడా జరుగుతుందన్నారు.



అలాగే ప్రభుత్వ సొసైటీ వాళ్లకు అమ్మిన రైతులకు 15రోజుల్లో రైతు అకౌంట్‌లో అమౌంటు జమ అయ్యే విధంగా ఏర్పాటు చేస్తామని, అలాగే కొల్లాపూర్ నియోజకవర్గం రైతులు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరగబోయే రైతు సదస్సు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, నాయకులు దండు చంద్రయ్య, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వర్ రావు, పెద్దకొత్తపల్లి మండలం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకనేని లక్ష్మణరావు, మాజీ సర్పంచ్‌లు వి.సత్యం, పగడాల చిన్నయ్య, ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి, కుర్మయ్య, మాజీ ఎంపీటీసీలు తలారి ఖాజా, బద్య నాయక్, ధర్మేందర్, డి.శివ శంకర్, నాయకులు భీరం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు బాలు నాయక్, మేకల మల్లేష్, వెంకటస్వామి గౌడ్, ఓయూ నాయకులు రమేష్, కవి గాయకుడు డా.గాదరి చంద్రశేఖర్, శ్రీనివాస్ యాదవ్, వి. బాలింగ చారీ, బై రాముడు, జంగం పెద్ద నాగరాజు, వి.రాం ప్రసాద్, రాసాల సురేష్ గౌడ్, రాకేష్, కటామోని నారాయణ గౌడ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

- వర్ధం పర్వతాలు సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-కొల్లాపూర్

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 14,15 తేదీల్లో అచ్చంపేట పట్టణంలో నిర్వహించబోతా ఉన్నామని ఈ మహాసభల్ని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం జిల్లాలో రాజీలేని పోరాటాలు చేస్తుందని, కార్మిక, రైతు, కూలీల, మహిళలు, విద్యార్థి, యువజన, ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలను గత ప్రభుత్వాల కంటే వేగవంతంగా అమలు చేస్తూ కులాల మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తా ఉంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్రోల్, డీజిల్ వంటగ్యాసు నిత్యవసరాల పప్పులు వంట నూనెలు ధరలు ఆకాశాన్ని అంటుతా ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల్ని ఎల్ఐసీ రైల్వే, విమాన, విశాఖ స్టీలు ప్లాంటు సింగరేణి లాంటి సంస్థలను ప్రైవేటీకరిస్తుంది. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మారుస్తా ఉందన్నారు. కార్మిక చట్టాలను రద్దును తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. నల్ల చట్టాలను రైతు ఉద్యమం వల్ల వెనక్కికి నెట్టి మరోరకంగా కార్పొరేట్లకు వ్యవసాయాన్ని అప్పజెప్పడం కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రైతు రుణమాఫీ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలని, కొత్త రుణాలు ఇచ్చి రైతంగానే ఆదుకోవాలని, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మించి ఇవ్వాలని పేదలందరికీ ఫారెస్ట్ భూముల పట్టాలివ్వాలని, ఎస్ఎల్బీసీ కెనాల్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేసింది. నల్లమల్లలో యురేనియంతవ్వకాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సీపీఐ(ఎం) ముందు ఉందన్నారు. ఆదివాసి గిరిజనులకు అండగా నిలిచింది రైతు కూలీల కార్మికుల సంక్షేమం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తా ఉందన్నారు.



దళితులు గిరిజనుల పైన జరుగుతున్న దాడుల వ్యతిరేకంగా వారికి అండగా నిలబడింది. సీపీఐ(ఎం) రాబోయే కాలంలో జిల్లాలో ప్రజా సమస్య పరిష్కారానికై విశాలమైన ప్రజా పోరాటాల రూపకల్పన చేసుకోవడం కోసం అచ్చంపేట పట్టణంలో డిసెంబర్ 14, 15 తేదీల్లో పట్టణంలో బహిరంగ సభ రెడ్ సెట్ వాలంటీర్స్ ప్రదర్శన రెండవ రోజు ప్రతినిధుల సభ జరుగుతా ఉందన్నారు. ఈ సభకు లిముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి దశరథం, మండల నాయకులు తారా సింగ్, పత్తిని రాజు, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 14, 15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల ఏరియా కార్యదర్శి పొదిల రామయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పన కోసం రాబోయే రోజుల్లో నాగర్‌కర్నూలు జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు ఎదుగుదల కోసం నిర్మాణపరంగా ఎదగటానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే భవిష్యత్తులో ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాల నిర్వహిస్తామని ఈ మహాసభల ఉత్తేజంతో మరింత ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నాగరాజు, సురేష్, శాఖ కమిటీ సభ్యులు వెంకటేష్, కృష్ణ పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపులో పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్‌టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయలి వారిచే ఈనెల 19న ప్రారంభమయ్యి తొమ్మిది రోజుల పాటు నిర్విరామంగా కొనసాగిన ఈ ఉచిత కంటి శిబిరాన్ని దాదాపు 5వేల మందికి పైగా సందర్శించగా వీరిలో 4వేల మందికి పైగా పరీక్షలు చేసుకోగా కంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్న దాదాపు 2,800 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. వీరిలో కంటి శుక్లాలలతో బాధపడుతున్న 162 మంది పేషెంట్లను ఆపరేషన్ ప్రిపేర్ చేయగా వారిలో 150 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మిగతా 12 మంది పేషెంట్లు వివిధ కారణాలతో ఆపరేషన్‌కి హాజరు కాలేదన్నారు. నియోజకవర్గ నిరుపేదల కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలతో పాటు నియోజకవర్గ యువతను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగుతామని నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంకా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా సర్జరీల అనంతరం పేషెంట్లు మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవను ఎప్పటికీ గుర్తించుకుంటామని, నియోజకవర్గ పేద ప్రజలకు పెద్ద దిక్కుగా ఉంటూ, ఇంత మంది వృద్ధులకు, వికలాంగులకు కూడా విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ డా.శంకర్, డా.అస్థా, రాజు, శంకర నేత్రాలయ టీం సభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్, అభినవ్ రెడ్డి, యూసఫ్ బాబా, మల్లయ్య, రమేష్ నాయక్, కొండల్ యాదవ్, కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, రఘు, లింగం, మల్లేష్, శేఖర్,శ్రీపతి, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత భూములకు ధరణి స్టేటస్ నుంచి విముక్తి కలిగించాలి

- బుగడ జంగం హక్కుల పోరాట సమితి
- దళితులకు కొత్త పాస్ బుక్కులు ఇవ్వాలి

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలం కేంద్రంలో బుధవారం బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిసరన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మల్లికార్జున మాట్లాడుతూ మండలం పరిధిలోని పెద్ద కార్పముల గ్రామంలో 1977లో ఇందిరాగాంధీ పరిపాలనలో ప్రభుత్వ సీలింగ్ భూమి 16 ఎకరాల 30 గుంటల భూమి 11మంది దళిత కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. వారికి పాసు బుక్కులు కూడా మంజూరు చేయడం జరిగింది. గత 47ఏళ్లుగా భూమిని అనుభవిస్తూ రికార్డు ప్రకారంగా బ్యాంకుల్లో రుణాలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. కానీ ఇప్పటికీ ధరణి స్టేటస్‌లో ఎమ్మార్వో, ఆర్డీవో ఇచ్చిన భూములను పెండింగ్‌లో పెట్టి దళిత కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారని, తక్షణమే ఈ యొక్క 11 కుటుంబాలకు కొత్త పాస్ బుక్కులు మంజూరు చేయాల ని డిమాండ్



చేశారు.మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకొని ఈ 11 దళిత కుటుంబాల సమస్యను పరిష్కరించి తగు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నీడుగొండ కృష్ణయ్య, జిల్లా నాయకులు గడ్డం నరహరి, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు గడ్డం సుభాష్, యూత్ నాయకులు నిడుకొండ సిద్ధార్థ, తాలూకా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పడాల మహేష్, తడకల బాలమసి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రోడ్లపై ఆరబెట్టరాదు : సీఐ

- రోడ్డు ప్రమాదాలు జరగకుండా సహకరించాలి

నవతెలంగాణ - ఊరుకొండ

జాతీయ రహదారి 167 జడ్చర్ల - కల్వకుర్తి ప్రధాన రహదారులపై రైతు సోదరులు తమ పండించిన ధాన్యాన్ని రోడ్డుకి ఇరువైపులా ఆరబోయటం వలన ఈ మధ్యకాలంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ విషయాన్ని రైతు సోదరులు గుర్తించి ప్రమాదాలను నివారించాలని కల్వకుర్తి సీఐ నాగార్జున కోరారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై ధాన్యం ఆరబెట్టిన రైతన్నలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇకముందు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్ట రాదని సూచించారు. కార్యక్రమంలో ఊరుకొండ అన్న ఎస్సై వీరబాబు, పోలీస్ సిబ్బంది, రైతన్నలు, పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకలను స్నేహ పూరితంగా జరుపుకోవాలని

- డీఎస్పీ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



వచ్చేనెలలో జరిగే క్రిస్మస్ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు ఇవ్వకుండా, ప్రతి ఒక్కరు స్నేహ పూర్వక భావంతో మెలుగుతూ శాంతి భద్రతలకు విగాథం కలిగించకుండా శాంతియుత వాతావరణంలో ఈవేడుకలను జరుపుకోవాలని జిల్లా డీఎస్పీ శ్రీనివాస యాదవ్ అన్నారు. కేంద్రాల్లోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం హిందూ, క్రిస్టియన్స్ మత పెద్దలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో లౌకికవాద దేశమని ఎవరికి నచ్చిన వారు వారు పండుగలను జరుపుకుంటున్నారని, దేవుడనే వాడు అందరికీ ఒకటేనని అలాంటప్పుడు అందరం మతసామరస్యంతో పండగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. కొల్లాపూర్ సిఐ కె.మహేష్, స్థానిక ఎస్సై వి.సతీష్, మండల హిందూ సోదరులు, క్రిస్మస్ సోదరులు, మండల పెద్దలు పాల్గొన్నారు.

కేఎల్ఐ కాల్వ పనుల మరమ్మతులు

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ-వంగూరు

కేఎల్ఐ కాల్వ ద్వారా నీరు సమృద్ధిగా పారి రైతులకు మేలు జరుగుతుందనుకుంటే పొరపాటని రైతు గెల్వాల్ రావు తెలిపారు. వంగూరు మండల పరిధిలోని శ్రీ గోల్డ్ వెంచర్ సమీపంలో ఉన్న కేఎల్ఐ కాల్వ తెగిపోవడంతో పెద్ద ఎత్తున నీరు వృధాగా పోవడంతో ముందున్న మిగతా రైతుల పరిస్థితి ఏంటని నవతెలంగాణ సంచికలో 6 రోజుల కింద వార్త ప్రచురించడంతో వెంబడే డీఈ, ఈఈ స్పందించి బుధవారం కేఎల్ఐ తెగినా కాలువ మరమ్మత్తు పనులు చేపట్టారు. అక్కడ చుట్టుపక్కల ఉన్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. నవతెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.



బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

- జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల

నవతెలంగాణ-తెలకపల్లి



బాలల హక్కుల పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని వారి హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నరహరి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వీరోజీ, బచ్చన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-తిమ్మాజిపేట



మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు మండల్ లెవెల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ఉర్దూ మీడియం, గొరిట, ఆవంచ, పోతిరెడ్డిపల్లి, చేగుంట గ్రామాలలో ఉన్న పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో బి.సరిత, జి.శ్రీధర్, నాజ్రీన్ గెలుపొందారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ శెట్టి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అమర్, దేవేంద్రం తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామం వడ్డే దాసర్ల నాగమ్మ పెద్ద కురుమయ నాగమ్మ ఆహ్వానం మేరకు వారి కుమార్తె వివాహానికి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంట వెన్నచర్ల మాజీ సర్పంచ్ మాచర్ల ఈదన్న గౌడ్, మాజీ వార్డ్ మెంబెర్ బై రాముడు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుంటిపిల్ల రాముడు, నాయకులు వంగూరి రాం ప్రసాద్, రాసాల సురేష్ గౌడ్, ఎం.శంకర్, ఇరుగదిండ్ల మల్లేష్, బండారి రాముడు, ఓర్సు సుల్తాన్, బైని బాబు పాల్గొన్నారు.

హాస్టలను తనిఖీ చేసిన తహసిల్దార్

నవతెలంగాణ-వెల్దండ



మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహన్ని, సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో బుధవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంట గదిలో ఆహార పదార్థాలను, నిత్యవసర సరుకులు, కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ్రమైన వాతావరణంలో వండి విద్యార్థులకు వడ్డించాలని వార్డెన్లు ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్ఐ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన అంజమ్మ అనే మంగళవారం మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొప్పు ఎర్రయ్య బుధవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.4వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

ఉరి వేసుకుని మండల వాసి మృతి..

నవతెలంగాణ-వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన నరేష్ (27) అనే యువకుడు హైదరాబాదులో నివాసం ఉంటూ మంగళవారం అర్ధరాత్రి ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నరేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ పీఎంటీ కాలనీలో నివాసం ఉంటూ సెంట్రింగ్ పనులు చేస్తూ ఉండేవాడు. కుటుంబ కలహాలతో మంగళవారం అర్ధరాత్రి ఇంట్లో ఉరి వేసుకుని గుర్తించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరేష్ మృతితో కోట్ర గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

ఈవీఎంలు అత్యంత సురక్షిత మైనవి

• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-నారాయణపేట

భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఈవీఎంలు అత్యంత సురక్షిత మైనవిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలను ట్యాంప రింగ్ చేయొచ్చని పేర్కొంటూ మళ్ళీ బ్యాలెట్ పేపర్లకు అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని, పిల్‌ను పరిశీలించిన సుప్రీం కోర్టు ధర్మాసనం కేసును కొట్టి వేస్తున్నట్టు తీర్పులు వెలువరించారని తెలిపారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, పీబీ.వరాలే ఈ అంశంపై విచారణ జరిపిన అనంతరం పిటిషన్‌ను కొట్టివేస్తూ సంచలన తీర్పును ఇచ్చారన్నారు. నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎం కరెక్ట్ అని చెప్పడం, ఓటమి పాలైనప్పుడు మాత్రం ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తపరచడం సరికాదని న్యాయస్థానం పేర్కొన్నట్లు తెలిపారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వాసనీయతకు మద్దతుగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు అందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నికలలో చురుకుగా పాల్గొనాలని కోరారు.

కోయిసాగర్‌ను సందర్శించిన గురుకుల విద్యార్థులు



నవతెలంగాణ-ధన్వాడ

మండల పరిధిలోని కొండాపూర్ గిరిజన గురుకులం విద్యార్థులు మంగళవారం ప్రభుత్వ కోయిల్ సాగర్ ప్రాజెక్టును సందర్శించారు. కార్తీక మాసం వన భోజనం కార్యక్రమంలో భాగంగా కోయిల్ సాగర్‌ను సందర్శించినట్లు గురుకులం ప్రిన్సిపాల్ ఎం.రాజారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాంబయ్య నాయక్, పీడీ డా.రామ్మోహన్ గౌడ్, కొండాపూర్ గిరిజన పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు విజయోత్సవ పండగకు తరలి రావాలని



నవతెలంగాణ-మక్తల్

రైతు పండుగకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. మక్తల్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. శనివారం మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు విజయోత్సవ పండుగకు రైతులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వం రైతు భాగాలో రుణమాఫీ డబ్బులు జమ అయ్యాయన్నారు. మాజీ సర్పంచ్ చంద్రకాంత్ గౌడ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవి కుమార్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో అల్పాహారం అందజేత..



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు అల్పాహారం అందజేసినట్లు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఎ.రవికుమార్ తెలిపారు. సుమారు 20 మందికి పైగా విద్యార్థులకు %ం% వారి తల్లిదండ్రులకు అల్పాహారం పంపిణీ చేశామని అన్నారు. అంతకుముందు రాత్రి విద్యార్థుల తల్లిదండ్రులకు దుప్పట్లను సైతం పంపిణీ చేశామని అన్నారు. కార్యక్రమంలో నేతలు నూరుద్దీన్, ఫయాజ్, ఉస్మానుద్దీన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు



నవతెలంగాణ-కృష్ణ

వరి పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని కూసుమూర్తి గ్రామంలో చోటు చేసుకుంది. రైతు లవ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎప్పటిలాగే వరి కోతలో ఆదివారం ఉండడం వల్ల వరి ఒడ్డున ఉన్నా వరి పొలం గట్టున ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను గుర్తుతెలియని వ్యక్తులు వాహనంలో పొలం దగ్గర వెళ్ళి నట్టు ఐదుగురు కలిసి కరెంట్ ను ఆఫ్ చేసి ట్రాన్స్‌ఫార్ ను పగులగొట్టి వాటి లోపల ఉన్నా విద్యుత్ వస్తువులు రాగి తదితరాలను తీసుకుని వెళ్లారు, పొద్దునే పొలం దగ్గర వెళ్లి చూడగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్ కనిపించక పోవడం వల్ల చోరీ గుర్తినట్లు నిర్ధారించి పోలీసులు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన అన్నారు.

అభ్రోజ్‌కు ఎమ్మెల్యే అభినందన

నవతెలంగాణ-మక్తల్

ఢిల్లీ యూనివర్సిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం యన్ యస్ యు ఐ జాతీయ సెక్రెటరీగా పోటీచేసి గెలిచిన తెలంగాణ యన్ యస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ కీలక పాత్ర పోషించిన మక్తల్ యన్ యస్ యు ఐ అధ్యక్షుడు అభ్రోజ్‌ను అభినందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, జిల్లా నాయకులు నూరుద్దీన్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, శాలం, టౌన్ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు హుసముద్దీన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్యాణ్ గౌడ్, యువ నాయకులు రవూఫ్, ఆకాశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానం

నవతెలంగాణ-నారాయణపేట

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమురయ్య హాలులో బుధవారం నిర్వహించిన సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నారాయణపేట జిల్లా ఉద్యోగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టినట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఐటీయూ నిర్వహించిన పోరాటాలపై బలరాం ప్రసంగించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల దృష్టికి తీసుకెళ్లారు. అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు, ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు, ఆర్పీలు, వీవోఏలకు ఉపాధి క్షేత్ర సహాయకులకు, కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్‌తో పాటు 33 జిల్లాల సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారని తెలిపారు.



'అక్రమ అరెస్టులు సరికాదు'



నవతెలంగాణ-మాగనూర్

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్టు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు భరత్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం మధ్యాహ్న భోజనం చేసిన 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా మక్తల్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల పరామర్శించేందుకు వెళ్లిన తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గత వారం రోజుల క్రితం ఎక్కడ ప్రభుత్వ హైస్కూల్‌లో ఉన్నట్లు వంటి ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ, డీఈవోని సస్పెండ్ చేసినా మళ్ళీ అదే జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులు అస్వస్థత గురయ్యారు. దీనికి కారణం జిల్లా కలెక్టర్‌ని అందుకు ఆమెను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, నయం, డీవైఎఫ్ఐ నాయకులు రాఘవేందర్, నరేష్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాకేత్, అంబరీష్, శివ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి : అఖిల పక్షం

మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ మళ్ళీ పునరావృత్తమైనా చర్యలు చేపట్టకుండా జరిగిన విద్యార్థులు బయటి నుంచి తెచ్చుకున్న తినుబండారాలే కారణమని బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్న కలెక్టర్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని సీపీఎం, అంబేద్కర్ యువజన సంఘం, పీవైఎల్, ఎమ్మార్పీఎస్, డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు బి.భాస్కర్, పృథ్వీరాజ్, జెర్జల్ నాగేష్, రామచంద్ర, మహేష్ మాట్లాడుతూ గత మూడు, నాలుగు రోజుల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితం కావడం వల్ల విద్యార్థులు అస్వస్థత గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్లనే మళ్ళీ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ పునరావృతమయ్యిందన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చేందుకే



విద్యార్థులే బయట నుంచి తెచ్చుకున్నటువంటి తినుబండారాలే కారణమనడం కలెక్టర్ బాధ్యతారాహిత్యమన్నారు. ప్రభుత్వం స్పందించి కలెక్టర్‌ను విధుల నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్టల్ గురుకుల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి మిగతా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు అజయ్, రాకేష్, గణేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రమేష్, వసంత, శంకర్రు, నర్సిములు, నాయకుల ఆనంద్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు..

నవతెలంగాణ-కృష్ణ

మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు బుధవారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మాగనూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థత గురి కావడంతో బీఆర్ఎస్ నాయకుల ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు తెల్లవారుజామున బీఆర్ఎస్ నాయకుల ఇంటి దగ్గరకు వెళ్లి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైందని, వెంటనే దీనికి కారణభూతులైన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, పోలీసులు ఇంటికొచ్చి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు, తదనంతరం వారిని వదిలిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు గిరి తాత, శంకర్ నాయక్, కృష్ణ రెడ్డి, శేఖర్ నేసేర్, ఉన్నారు.



వికలాంగులకు రూ.6వేల పింఛన్ అమలు చేయాలి




నవతెలంగాణ-మరికల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.6వేల పింఛన్ అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ ఎంపీడీ పావనికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికలాంగులకు పింఛన్ రూ.6వేలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచుతామని, వృద్ధుల, వితంతువుల పింఛన్ రూ.4వేలకు పెంచుతామని హామీ నిచ్చి, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పింఛన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పింఛన్ పెంచేందుకు డబ్బులు లేవని చెప్తున్న మరో పక్క కమిషన్ వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారన్నారు. పింఛన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పింఛన్లు మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారన్నారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్లు బలోపేతం చేసి అందులో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ ఇచ్చి 150 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో ప్రత్యేకంగా గ్రూప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపు నిర్వహణలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా స్థాయిలో 3నెలలకు ఒక్కసారి జరగాల్సిన 'ఏ' అడ్వైజరీ కమిటీ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు. సమస్యల పరిష్కారం చేయకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు వర్కింగ్ ప్రెసిడెంట్ భీమ్ రావు. ప్రైవేట్ పరిశ్రమల్లో నిరుద్యోగ వికలాంగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేకంగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వికలాంగులతో ప్రత్యేక గ్రూప్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. వికలాంగుల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె రాములు, మండల ప్రధాన కార్యదర్శి బి మల్లేష్, %శ% హనుమంతు, దస్తాద మల్లేష్, కోశాధికారి చింతనూరు ఆశప్ప, లక్ష్మమ్మ, వెంకటప్ప, శ్రీనివాసులు, జి అంజనేయులు పి రాములు తదితరులు పాల్గొన్నారు.

లాభాలలో పేట వ్యవసాయ మార్కెట్ : చైర్మన్

నవతెలంగాణ-నారాయణపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఏ డా.చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి బాటలో నడుస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సదాశివ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా పేట మార్కెట్‌కు 5,01,40,206 ఆదాయం వచ్చిందని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా వ్యవసాయ మార్కెట్‌లో తమ పంటలను అమ్మి లాభపడవలసిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 500 రూపాయల వరి బోనస్‌ను వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు. ప్రస్తుత మార్కెట్‌లో అధికంగా వరి(హంస, సోనా) కందులు (ఎర్రవి, తెల్లవి) క్రయ విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

• మరికల్ తహసీల్దార్ జమీల్



నవతెలంగాణ-మరికల్

మరికల్ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల ఉన్నత పాఠశాలను, తహసీల్దార్ జమీల్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విద్యార్థులను, మధ్యాహ్న భోజనం ఏ విధంగా చేస్తున్నారని వారికి ఏలాంటి భోజనాలు అందిస్తున్నారని దానిపై పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ప్రిన్సిపాల్, వంట నిర్వాహకులకు సూచించారు. వారికి ఉత్తేంచిన పలు సూచన చేశారు. బియ్యం నిల్వ ఉన్న గదిలోకి వెళ్లి, బియ్యాన్ని చేతిలో తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆహార పదార్థాల సామగ్రి, స్టాక్ రిజిస్టర్, తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో పాటు కూర్చొని భోజనం స్వీకరించారు. విద్యార్థులను భోజన నాణ్యత గూర్చి అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ గురుకుల హాస్టల్ విద్యార్థులకు పోషక భోజనం కొనసాగించాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విష్ణు కుమార్, చరణ్ తేజ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి





నవతెలంగాణ-నారాయణపేట

దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ, దీక్ష దివస్ జిల్లా ఇంచార్జ్ కోటి రెడ్డితో కలిసి పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు ఈ క్రమం నారాయణపేట జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే ఉత్సవం. దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాధికారులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త్ భారత్ పై అవగాహన





నవతెలంగాణ-ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది విద్యార్థులకు బాలల హక్కులు, చట్టాలు, సోషల్ మీడియా దుష్ప్రభావంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డ్రాఫిక్ కుమార్ మాట్లాడుతూ 18ఏళ్ల లోపు ఆడపిల్లలకు వివాహాలు చేయకూడదని, ఐదేళ్లు పిల్లలను ఎవ్వరు కూడా పనుల్లో పెట్టుకోకూడదన్నారు. పనులు పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం మన దేశాన్ని బాల్య వివాహ ముక్త్ భారత్‌గా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ కుమార్, చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం గోపాల్, నాగరాజు, గణపతి, హార్డీ, సరిత, శేఖర్, నరేష్, యాసిన్ బేగం, విద్యార్థులు, జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది శ్రావణ్ కుమార్, భాగ్య శ్రీ పాల్గొన్నారు.

మక్తల్ : బేటి బచావో-బేటి పడావో బృందం మక్తల్ మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సభ్యులు నిర్వహించారు. బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని బుధవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రి ప్రారంభించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించుటకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన కారణమన్నారు. అనంతరం బాల్య వివాహాలు లేని దేశం, బాల్య వివాహాలు లేని రాష్ట్రం, బాల్య వివాహాలు లేని జిల్లాగా మన అందరం ప్రయత్నం చేద్దామని బాల్య వివాహ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు చేయకూడదని వారికి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే అధికారుల దృష్టికి లేదా టోల్ ఫ్రీ నెంబర్1098 కి సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనిత, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ రాధ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అరెస్ట్‌తో నిరసనలు



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణంలో బీఆర్ఎస్ ఉద్రిక్తత చోటు చేసుకుంది. మాగనూర్‌లోని పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ కావడం వల్ల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపు ఇవ్వడంతో పోలీసులు ముందస్తు జాగ్రత్తగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ నర్సింహ గౌడ్, రాజుల ఆశి రెడ్డి ఇళ్లను నిరసనగా స్థానిక అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. ధర్నాకు అనుమతి లేదంటూ పోలీసులు చెప్పినా వినకుండా నిరసన కు దిగడంతో భారీ బందోబస్తుతో వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

నవతెలంగాణ 5
జోగులాంబ-గద్వాల
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

ఈవీఎంలు సురక్షితమైనవిగా సుప్రీంకోర్టు తీర్పు



- జిల్లా ఎన్నికల అధికారి బీ. ఎం. సంతోష్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఈవీఎంలు అత్యంత సురక్షితమైనవిగా సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని పేర్కొంటూ మళ్లీ బ్యాలెట్ పేపర్లకు అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని, పీల్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం కేసును కొట్టి వేస్తున్నట్టు తీర్పులు వెలువరించారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు విక్రమ్‌నాథ్, పీ.బీ. వరాలే ఈ అంశంపై విచా రణ జరిపిన అనంతరం పిటిషన్ ను కొట్టివేస్తూ సంచలన తీర్పును వెలువ రించినట్లు పేర్కొన్నారు. నాయకులు ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్ట్ అని చెప్పడం, ఓటమి పాలైనప్పుడు మాత్రం ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తపరచడం సరికాదని న్యాయస్థానం పేర్కొన్నట్లు తెలిపారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని తెలిపారు. ఓటర్లు అందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నికలలో చురుకుగా పాలొనాలని ఆయన కోరారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



నవతెలంగాణ - ధరూర్

మండల పరిధిలో పారుచర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పారుచర్ల పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి రవీంద్ర బాబు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రతి సోమవారం ,బుధవారం ,శుక్రవారం, వారానికి మూడుసార్లు పెట్టే గుడ్లను పరిశీలించి మంచిగా ఉన్న గుడ్లను విద్యార్థులకు అందించాలని, చెడిపోయిన గుడ్లను తీసివేయాలని పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని ఈ సందర్భంగా వంట ఏజెన్సీలకు సూచించారు. బియ్యాన్ని బాగుగా కడిగి మీరు కూడా పరిశుభ్రంగా ఉండి వంట చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సరోజమ్మ, ఉపాధ్యాయులు రాజశేఖర్ , సీఆర్పీ నర్సింలు ఉన్నారు.

ప్రతిభావంతులకు సత్కారాలు

- మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ సంవత్సరం క్రిస్మస్ పండుగ సంబరాల సందర్భంగా సామాజిక, విద్య ,వైద్య ,సాహిత్య, క్రీడ,కళా రంగాలలో సేవ కనబరిచిన ప్రతిభా వంతులైన క్రైస్తవ వ్యక్తు లను, క్రైస్తవ సంస్థలను తెలంగాణ ప్రభుత్వం సత్కరిస్తున్నట్లు జిల్లా మైనా రిటీస్ సంక్షేమ శాఖ అధికారి ఎం.పి. రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటన లోతెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ (మైనారిటీస్) ఫైనాన్స్ కార్పొరేషన్ వారు 10సం.కు పైబడి ఉత్తమ సేవ/ ప్రతిభ కనబరిచిన వ్యక్తులను, 30 సంవత్సరాల పైబడి ఉత్తమ సేవ/ ప్రతిభ కనబరిచిన సంస్థల నుంచి నామి నేషన్లు స్వీకరి స్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ ఫారాలు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో వ్యక్తిగతంగా లేదా ఱషష్‌.ౖఓషఎ-టష.ఱఅ వెబ్ సైట్ నుంచి పొందవచ్చునని పేర్కొన్నారు. పూర్తిచేసిన నామినేషన్ ఫారాలు డిసెంబర్ 5వ తేదీ లోగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పి ంచాలని,వివరములకు 7013032567 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

అధ్వానంగా రోడ్డు..

- ఇబ్బందుల్లో వాహనదారులు
- రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికుల వేడుకోలు



నవతెలంగాణ - మల్దకల్

మండంలోని మర్లపల్లి, జిల్లెడ బండ బిజ్వారం మీదుగా పోయే రోడ్డు కంకర తేలి గుంతలు మాయంగా మారింది. ఈ రోడ్డుమీదా పోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ జిల్లా కేంద్రాన్ని చేరుకుంటున్నామని బైకు, ఆటో, లారీలు కార్లు తదితర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణించే వాహనదారులకు ఒంటినొప్పితో పాటు తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు ఎక్కడున్నారో మా గ్రామాల సమస్యలు పట్టవా..? మేము మీకు ఓట్లు వేయలేదా అని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించి సమయానికి బస్సులు నడపాలని సంబంధిత అధికారులను ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దీక్షా దివస్‌ను జయప్రదం చేయండి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



నవంబర్ 29, 2009న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ప్రకట రావడానికి నాంది పలికిన రోజు, కెసిఆర్ చేసిన ఆమరణ దీక్షను దీక్షా దివస్' అని నామకరణం చేయడం జరిగిం దన్నారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ ఆదేశాల మేరకు.. జోగులాంబ గద్వాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ నెల 29వ తేదీన తలపెట్టిన దీక్షదివాస్ కార్యాక్రమం ఉదయం 10 గంటలకు జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమానికీ జిల్లా దీక్షాదివస్ కార్యాక్ర మానికి ముఖ్య అథితిగా ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తో పాటు ఆలంపూర్ ఎమ్మెల్యే హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై దీక్షాదివస్ కార్యాక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వివాహ వేడుకల్లో.. నందిన్నె గ్రామస్తులు



నవతెలంగాణ - ధరూర్

హైదరాబాద్ నగరంలోని శంషాబాద్ ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య మేనకోడలు వివాహ వేడుకల్లో నందిన్నె గ్రామస్తులు మాజీ ఎంపీటీసీ గీత, ఆంజనేయులు, నందిన్నె మహదేవ్, గోకారప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

కనీస వేతనాలు అమలు చేసేవరకు పోరాటం



- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డీ. రమేష్

నవ తెలంగాణ - అలంపూర్

కనీస వేతనాలు అమలు చేసే వరకు పోరాటం టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డీ. రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం అలంపూర్ పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీ. రమేష్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ సాధన కోసం జరిగే దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాన్ని మంజూరు చేయాలనే ఏకైక డిమాండ్‌తో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి పోరాటం కొనసాగుతుందని, పాఠశాల స్థాయి నిరసనలు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, జిల్లా రిలే నిరాహార దీక్షలు, బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి. మద్దిలేటి, అలంపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి రాముడు, జీ బయన్న, కేజీబీవి ఎస్ఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సామాజిక సేవ కలిగి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం గద్వాల జిల్లాలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 77వ ఎన్‌సీసీ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ బీ. ఎం.సంతోష్ హాజరయ్యారు. ఎన్ సీసీ విద్యార్థుల కవాతు, గౌరవ వందనంతో కలెక్టర్ , ఇంచార్జ్ విద్య శాఖ అధికారి కాంతమ్మకు ఘన స్వాగతం పలికి అథితులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనే అత్యధిక విద్యార్థినీ, విద్యార్థులలు కలిగిన పాఠశాల అని, ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా ఎన్‌సీసీ యూనిట్లు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు సామాజిక సేవలో భాగస్వాములయ్యేలా తయారు చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ఎన్‌సీసీ విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని, చదువుతో పాటు చక్కటి క్రమశిక్షణ గల ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్‌సీసీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం దేశ రక్షణలో భాగంగా త్రివిధ దళాలకు అనుబంధంగా పాఠశాల స్థాయిలో యూనిట్లను ఏర్పాటు చేసి వారికి కర్తవ్యం, ఐక్యమత్యం, క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్ది దేశ సంఘటిత శక్తులలో ఒకటిగా ఉండటానికి కృషి చేయాలన్నారు. యుద్ధ సమయాలలో రెండవ రక్షణ శ్రేణిగా సేవలు అందించడం , వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మీరు కూడా జీవితంలో ఉత్తమ పౌరులుగా తయారై సమాజాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మీ లక్ష్యాలను మరవకుండా నిరంతరం సాధనతో విజేతలు కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఇంటర్ డిగ్రీ కాలేజీలలో కూడా ఎన్‌సీసీ యూనిట్లను ప్రారంభించాలని , విద్యార్థులందరూ అందులో పాల్గొనేటట్లు చూడాలని అన్నారు. మీకు భవిష్యత్ లో ఎన్‌సీసీ కోట కింద ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద



మరుగుదొడ్లకు గాను లక్ష రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసయ్య, సీటీఓ రాముడు, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, పూర్వపు ఎన్‌సీసీ ఆఫీసర్లు, సెక్యూరిటీ ఆఫీసర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాగనూరు స్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్ దురదృష్టకరం

- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడం తగదని, మాగనూరు స్కూల్లో మళ్లీ ఫుడ్ పాయిజన్ దురదృష్టకరం అని, ఇప్పటికే రాష్ట్రంలో 48 మంది విద్యార్థులను సీఎం పొట్టన పెట్టుకోవడం దురదృష్టకరం అని బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. బుధవారం అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ మున్సిపాలిటీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల మరణాలు సర్కార్ హత్యాలే అని అన్నారు. పసి ప్రాణాలు పోతున్న చలనం లేదా..? ఇదేనా ప్రజా పాలన అంటే..? హాస్టల్లో దుస్థితిపై కనీసం సమీక్ష పెట్టలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థిని శైలజ మృతి అత్యంత దురదృష్టకరం అని, ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఆమె మరణించి 24 గంటలు కాకముందే మంగళవారం నారాయణపేట జిల్లా మాగనూరు పాఠశాల విద్యార్థులు 30 మంది ఫుడ్ పాయిజన్ తో దవఖానలో చేరడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. నీలి మేఘాల్లో సీఎం రేవంత్ .. నీలి నీడల్లో గురుకులాల భవిష్యత్తు... పట్టెడు అన్నం కోసం విద్యార్థుల పోరాటం-మూసీ ముడుపుల కోసం రేవంత్ ఆరాటం. కంచంలో పురుగులు, కాటేసే పాములు, కారణం లేని మరణాలతో విద్యార్థుల పరిస్థితి ఉందన్నారు. కనీస వసతులు, సరిపడా మరుగుదొడ్లు లేక అనారోగ్యాలతో విద్యార్థుల పోరాటం చేస్తున్న పట్టించుకోని రేవంత్ రెడ్డి. పురుగుల అన్నం తిని అంబులెన్స్‌లో విద్యార్థులు-పంచభక్ష పరమాన్నాలు తిని హెలికాప్టర్ లో రేవంత్, మంత్రుల షికార్లు మూసీలో లక్షల కోట్లు కుమ్మరిస్తున్న ముఖ్యమంత్రి-విద్యార్థి కడుపుకు నాణ్యమైన బుక్కెడు బువ్వ కోసం ఖర్చుపెట్టవా? తక్షణమే విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్వి పోరాటంకు సిద్ధం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూని వర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు మరి నియోజకవర్గ నాయకులు ఖాజావలి రాజు పాల్గొన్నారు.



మండలస్థాయి వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ - ధరూర్

మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం పైన వ్యాసరస పోటీలు నిర్వహించి విజేతలుగా ఎంపిక కాబడిన వారు బాల భవన్ గద్వాలలో జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు , పాఠశాల ఉపాధ్యాయులు శ్రీహరి, వనజ, రాఘవేంద్ర, ఆంజనేయులు ఎల్ల స్వామి శ్రీనివాసులు ,సీఆర్పీ నరసింహులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలోని ఉన్న గట్టు మండలం ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులకు ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహి ంచారు. విజేతలుగా గట్టు మొదటగా ఎస్ రజిత, జెడ్పీహెచ్ జిల్లా పరిషత్ పాఠశాల ఇందువాసి ద్వితీయ రూపవతి, జిల్లా పరిషత్ పాఠశాల ఇందువాసి మూడో కమ్మరి స్పందనలు నిలిచారు. జిల్లా పరిషత్ పాఠశాల గట్టు వీరి ముగ్గురు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ నల్లారెడ్డి ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా డిసెంబర్ 3న జిల్లా స్థాయిలో జరిగే వ్యాసరచన పోటీలకు వీరు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి నేడు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో దర్జాగా మద్యం వాహనం

- జాడ లేని తనిఖీలు
- అధిక ధరలకు అమ్మకాలు



నవ తెలంగాణ - ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా మద్యం సరఫరా చేసిన గ్రామాలలో మద్యం అమ్మకాలు జరిగిన చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్తున్న కింది సంబంధిత స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో గ్రామాలలో తనిఖీలు నిర్వహించకపోవడంతో ఈ సాకు తోనే ఊట్కూర్ మండలంలో మద్యం వ్యాపారం జోరు అందుకుందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో నిత్యం మద్యం నిండిన వాహనం ఏదో ఒక గ్రామ పంచాయతీలో చక్కర్లు కొడుతూ (తిరుగుతూ) మద్యం సరఫరా చేస్తున్న పట్టించుకునే వారే కరువైపోయారని మండల ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో మద్యం వాహనం తిరగడంతో మద్యం సేవించేవారు చిన్న పెద్ద తేడా లేకుండా మద్యం అలవాటుకు గురయ్యే అవకాశం లేకపోలేదని గ్రామీణ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. దర్జాగా మద్యం వాహనం గ్రామాలలో తిరుగుతున్న పట్టించుకునే వారే కరువైపోయారని దీనితో ఉదయం అయితే చాలు మద్యం నిండిన వాహనం గ్రామాలలో దర్శనమిస్తుంది నెలల తరబడి మద్యం వాహనం గ్రామాల్లో తిరుగుతున్న వాటి వైపు అధికారులు దృష్టి పెట్టకపోవడం కోసం మెరుపు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో ఒకటే వైన్ షాపునకు అనుమతులు ఉన్నాయి. దొడ్డి దారిలో బెల్ట్ షాప్ లకు విక్రయాలు కోసం ప్రత్యేక వాహనంలో సరఫరా జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . అంతేకాదు మద్యం బాటిల్ పై ఎమ్మార్పీ రేటు కంటే ఐదు రూపాయలు వరకు అదనంగా బెల్ట్ షాపులకు విక్రయిస్తూ సొమ్ము తీసుకుంటున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. దీంతో బెల్ట్ షాప్ లో నిర్వాహకులు కూడా అధిక ధరలకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తుండడంతో మందుబాబుల నడ్డీ విరుస్తుందని మందు ప్రియులు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు గ్రామాల వైపు తనిఖీలు నిర్వహిస్తే అక్రమ మద్యం అమ్మకాలు మద్యం సరఫరా అయ్యే విషయం బయటపడే అవకాశం లేకపోలేదని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు

అధిక ధరలకు అమ్మకాలు

మద్యం ధరలు చుక్కలు చూపిస్తున్నాయని మద్యం ప్రియులు వాపోతున్నారు ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు కొనసాగించాలని ఆదేశాలు ఉన్న దీనికి భిన్నంగా మండలంలోని గ్రామాలలో అక్రమంగా మద్యం వ్యాపారం కొనసాగుతోంది. మరోపక్క ఎమ్మార్పీ ధరల కన్నా పది రూపాయల నుంచి రూ.15 రూపాయల వరకు అధికంగా అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు మద్యం ప్రియులు వాపోతున్నారు. అధిక ధరలకు అమ్ముతున్న ఎవరు పట్టించుకోవడంలేదని, అలవాటు ఉంది కాబట్టి అధిక ధరలకు కొనుగోలు చేసి మద్యం సేవించే పరిస్థితి దాపురించిందని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కస్తూర్బా విద్యార్థినీపై .. వంటనూనె పడి తీవ్రగాయాలు

నవతెలంగాణ - నవాబ్ పేట



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో తోమ్మిదవ తరగతి చదువుతున్న జల్సా అనే విద్యార్థినీపై కాగిన వంటనూనె పడి తీవ్ర గాయాలయ్యాయి. వంటగదిలో వంట మనుషులు అల్పాహారం చేయడానికి సహకరించాలని పిలువడంతో అక్కడ వెళ్లి సహాయం చేయడానికి వెళ్లిన విద్యార్థినీపై నూనె పడి చేతికి,మోకాళ్ళ దగ్గర తీవ్రంగా గాయపడ్డ సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్తతో గాయాలతో బాధపడుతున్న విద్యార్థినీని తల్లి తండ్రులు వద్దకు గుట్టుచప్పుడు కాకుండా పాఠశాల యాజ మాన్యం పంపిన విషయం ఆలస్యంగా బయట పడటంతో వారిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. విద్యార్థునులతో పని చేయి ంచ డం ఎంత వరకు సమంజసమని చదువు నేర్పుతారని పేది ంటి పిల్లలను కస్తూర్బా పాఠశాలలో చేర్పిస్తే పనులు చేయించడం తగదని, పాఠశాల యాజ మాన్యంపై వంటమనుషులపై తగు చర్యలు తీసుకో వాలనివిద్యార్థునులతల్లిదండ్రులుడిమాండ్ చేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యే ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ - మాగనూర్

మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మరోసారి విద్యార్థులు అస్వస్థత గురైన విషయం తెలిసిందే కాగా బీఆర్ఎస్ నాయకులు బుధవారం మండలంలో ధర్నకు సిద్ధమవుతున్న సమాచారంతో ముందస్తుగా డీ.ఎస్.పీ లింగయ్య నేతృత్వంలో పోలీసులు తెల్లవారుజామున మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. మక్తల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహిస్తారన్న అనుమానంతో ఉదయం మాజీ ఎమ్మెల్యేతో పాటు మగానూర్ మండల సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, పులరాము,వాకిటి రాజు,డీజిల్ సబెన్న,సుల్తాన్,మమ్మద్ హాలి,గజపతి,బీఆర్ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేసిన నారాయణ పేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.



అర్థమయ్యే విధంగా బోధించాలి : ఎంఈఓ

నవ తెలంగాణ - ఊట్కూర్



ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనలు అర్థమయ్యే విధంగా బోధించాలని ఎంఈఓ రామచంద్ర చారి అన్నారు. నవ తెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యను అందే విధంగా చూడడమే లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలకు తనిఖీలు చేపడ్తున్నట్లు పేర్కొన్నారు.

నవ : మండలంలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలున్నాయి ఎంతమంది విద్యార్థులు ఉన్నారు ?

ఎంఈఓ : ప్రభుత్వ పాఠశాలలున్నాయి అందులో5125 విద్యార్థులు చదువుకుంటున్నారు.

నవ : ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఖాళీలు ఎన్ని ఉన్నాయి ?

ఎంఈఓ : 231 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన ఉండగా వీటికి గాను 197 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 34 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

నవ : వంట ఏజెన్సీలు ఎన్ని పనిచేస్తున్నాయి ..?

ఎంఈఓ : అన్ని ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలు కొనసాగుతున్నాయి

నవ : ఎన్ని పాఠశాలలకు గదుల కొరత ఉన్నాయి.. ?

ఎంఈఓ : మండలంలోని చిన్న పొర్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 4 గదులు అవసరం ఉందని, త్వరలో మంజూరయ్యే అవకాశం ఉంది.

నవ : ఉపాధ్యాయులు సమయపాలన పాటించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎంఈఓ : ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి. సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు రెండుసార్లు చెప్పడం జరుగుతుంది. మూడోసారి అలాగే కొనసాగితే నిబంధనలో ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నవ : విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు పూర్తిస్థాయిలో అందాయా..?

ఎంఈఓ : విద్యార్థులకు ఒక జత దుస్తులు గతంలో అందివ్వడం జరిగింది. త్వరలో మరో జత దుస్తులు వస్తాయి. పార్ట్ 2 లో భాగంగా 67శాతం పుస్తకాలు వచ్చాయి. ప్రతి పాఠశాలకు వచ్చిన పుస్తకాలను 67శాతం పంపిణీ చేయడం జరుగుతుంది. మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఆర్ సి కి వచ్చి పుస్తకాలు తీసుకుని వెళ్లడం జరుగుతుంది.

నవ : ఎన్ని రోజులకు ఒకసారి పాఠశాలలకు తనిఖీలు చేస్తారు.. ?

ఎంఈఓ : నిత్యం మండలంలోని రెండు,మూడు పాఠశాలలకు తనిఖీ చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీకి రావడం జరుగుతుంది.

నవ : తనిఖీకి వెళ్ళినప్పుడు ఎలాంటి సమస్యలు మీ దృష్టికి వస్తాయి..?

ఎంఈఓ : సమస్యలు మాత్రం ఎలాంటివి తమ దృష్టికి రావడం లేదని చిన్నపాటి సమస్యలు ఎప్పుడైనా వస్తే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరిష్కరించడం జరుగుతుంది. తమ దృష్టికి సమస్యలు ఏమైనా వస్తే తమ పరిధిలో ఉన్న వాటికీ పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుంది.

నవ : పార్ట్ 2 లో భాగంగా ఎన్ని పుస్తకాలు వచ్చాయి.. ఇంకా ఎన్ని రావాల్సి ఉంది..?

ఎంఈఓ : 67శాతం శాతం పుస్తకాలు వచ్చాయి.

నవ : 10 విద్యార్థులకు ఉపాధ్యాయులు మీరిచ్చే సూచనలు ఏమిటి..?

ఎంఈఓ : ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా బోదించాలని సూచించడం జరుగుతంది.